నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
మంగళవారం 22 ఆగస్టు 2023

ప్రజావాణికి 111 ఫిర్యాదులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 111 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ యాదిరెడ్డితో పాటు, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీఎస్ ఆర్టీసీ సేవలను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-ఏర్గట్ల



టీఎస్ ఆర్టీసీ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని గుమ్మిర్యాల్ ఎంపీటీసీ, బస్ విలేజ్ ఆఫీసర్ రవి అన్నారు. సోమవారం గుమ్మిర్యాల్ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. పెళ్లిళ్ల, శుభకార్యాలు, విహారయాత్రలకు తక్కువ రేటులో బస్‌లను ఆర్టీసీ అద్దె ప్రాతిపదికన అందిస్తుందని అన్నారు. టి 9 టికెట్ గురించి, గమ్యం యాప్ గురించి తెలుపుతూ..,వృద్ధులు,వికలాంగులు, బస్ పాసులను ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు.

పాత కాపులే


సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

- కామారెడ్డిలో బరిలో నిలవనున్న కేసీఆర్
- 8 స్థానాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే బీఆర్ఎస్ టికెట్‌లు
- బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-నిజామాబాద్

నియోజకవర్గం	అభ్యర్థి పేరు
ఆర్మూర్	ఆశన్నగారి జీవన్‌రెడ్డి
బోధన్	మహ్మద్ షకీల్ ఆమేర్
జుక్కల్(ఎస్‌సీ)	హన్మంత్ షిండే
బాన్సువాడ	పోచారం శ్రీనివాస్‌రెడ్డి
ఎల్లారెడ్డి	జాజాల సురేందర్
కామారెడ్డి	కేసీఆర్
ని. అర్బన్	బిగాల గణేశ్‌గుప్త
ని.రూరల్	బాజిరెడ్డి గోవర్ధన్
బాల్కొండ	వేముల ప్రశాంత్‌రెడ్డి

ఈసారి ముందస్తుగా టికెట్‌లు కేటాయింపు ఉంటుందని ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ.. అందుకు తగ్గట్టుగానే ఎన్నికలకు మూడు నెలల ముందే టికెట్‌లు కేటాయించింది. సిట్టింగులకే ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాలకు గాను.. 8 చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలకే సీట్లు కేటాయించారు. సోమవారం ఆయా నియోజకవర్గాల వారీగా అభ్యర్థులను ప్రకటించారు. అయితే ఈ సారి సీఎం కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో సైతం పోటీ చేయనున్నారు. గత కొన్ని రోజులుగా కామారెడ్డి ఎమ్మెల్యే గంపగోవర్ధన్ తానే పోటీ చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరినట్టు చెప్తూ వచ్చారు. ఎక్కువ మంది అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి ఇది వరకే రెండుసార్లు గెలిచిన వారు ఉండగా.. వారికి ముచ్చటగా మూడోసారి టికెట్‌లు కేటాయించారు. టికెట్‌లు కేటాయించడం పట్ల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, హన్మంత్‌షిండే సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే జాజాలకు బీఆర్ఎస్ బీఫాం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



బీఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభ్యర్థిగా జాజాల సురేందర్‌కు టికెట్ ఖరారు అయింది. సీఎం కేసీఆర్ విడుదల చేసిన జాబితాలో జాజాల పేరు కూడా ఉండటంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేపట్టాయి.

ఎల్లారెడ్డి నియోజ కవర్గ పరిధిలోని లింగంపేట్ మండలం నల్ల మడుగు గ్రామానికి చెందినా జాజల సురేందర్ హైదరాబాద్‌లో విద్యానభ్యసించారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో పాటు కలిసి కీలకంగా పని చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసి రాష్ట్రంలోనే అత్యంత మెజార్టీతో గెలుపొందారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పుడు కూడా జాజాల సురేందర్ కి టిక్కెట్ రావటంతో ఆయన కార్యకర్తలు అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జాజల సురేందర్ కి టికెట్ ఇవ్వడంతో కార్యకర్తలు కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ముచ్చటగా మూడోసారి

జుక్కల్ అభ్యర్థిగా మరోసారి షిండే

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గం నుంచి మరోసారి షిండేకు బీఆర్ఎస్ టికెట్ వరించింది. జుక్కల్ నియోజకవర్గంలో 2009, 2014, 2018, ముచ్చటగా మూడు సార్లు హ్యాట్రిక్‌గా గెలిచిన హన్మంత్ షిండేకు మరోసారి టికెట్ ఖరారు చేయడంతో నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

నిజామాబాద్ అర్బన్ నుంచి బిగాల..



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి బిగాల గణేశ్ గుప్త మరోసారి బరిలో నిలవనున్నారు. ఈ మేరకు టికెట్ కేటాయించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. గత రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా బిగాల గణేశ్ గెలుపొందారు. వివాద రహితుడిగా పేరుగాంచారు. దీంతో మరోసారి టికెట్ కేటాయించారు.

ఆర్మూర్ పగ్గాలు ఆశన్నగారి జీవన్‌రెడ్డికే

నవతెలంగాణ-ఆర్మూర్



నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ ముచ్చటగా మూడోసారి ప్రస్తుత ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డికే లభించింది. బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం తెలంగాణ భవన్‌లో విడుదల చేసిన పార్టీ అభ్యర్థుల జాబితాలో జీవన్ రెడ్డికే బీఆర్ఎస్ టికెట్ దక్కడంతో ఆర్మూర్ నియోజక వర్గ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. గులాబీ శ్రేణుల సంబురాలు నియోజకవర్గ వ్యాప్తంగా మిన్నంటాయి. జీవన్ రెడ్డికి మూడోసారి కూడా బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడాన్ని స్వాగతిస్తూ గులాబీ శ్రేణులు బాణసంచా కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సవాలు జరుపుకున్నారు. నియోజకవర్గమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఆర్మూర్ పట్టణమంతా బీఆర్ఎస్ కార్యకర్తల కోలాహలంతో సందడిగా కనిపించింది.

ఉద్యమకారుడి నుంచి ఉన్నత స్థాయికి..

సామాన్య రైతు కుటుంబం నుంచి తెలంగాణ ఉద్యమకారుడి వరకూ, స్వరాష్ట్ర సాధన తరువాత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధిగా ఉన్నత స్థాయికి జీవన్ రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూరు మండలంలోని జానకంపేట్ గ్రామంలో జీవన్‌రెడ్డి 1976 మార్చి 7న వెంకటరాజన్న, రాజాబాయి దంపతులకు జన్మించారు. ఆయన తండ్రి వెంకట రాజన్న గతంలో జానకంపేట్ గ్రామ ఉపసర్పంచ్‌గా పనిచేయగా, మామ యాల్లరాములు ఆర్మూరు ఎంపీపీగా పనిచేశారు. జీవన్‌రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టభద్రులై నిజామాబాద్ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం పీహెచ్ డీ చేస్తున్నారు. జీవన్ రెడ్డికి రజితారెడ్డితో వివాహం జరగగా వారికి ఇద్దరు కుమార్తెలు అనౌషికా రెడ్డి, అనణ్యరెడ్డి ఉన్నారు.

మూడోసారి వేములకే టికెట్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/భీంగల్


కృతజ్ఞతలు తెలుపుతున్న మంత్రి వేముల

బాల్కొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా ఉన్న వేముల ప్రశాంత్‌రెడ్డి బిఈ సివిల్ చేశారు. ఈయనది నిజమాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గంలోని వేల్పూర్ స్వగ్రామం. వేముల సురేందర్ రెడ్డి, మంజుల కుమారుడు. ఆయనకు భార్య నీరజారెడ్డి, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం బాల్కొండ నియోజక వర్గం నుండి రెండవ పర్యాయం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొదటి సారి 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి 36వేల ఓట్ల మెజారిటీతో, రెండవ సారి 2018లో 32వేల 408 ఓట్ల మెజారిటీ సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వరుసగా రెండు పర్యాయాలు జిల్లాలోనే అత్యధిక మెజారిటీ సాధించిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచాక 2016-18 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత కేసిఆర్ మంత్రి వర్గంలో 2019 సెప్టెంబర్ నుండి రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్నారు.

మరోసారి బరిలో పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్



బాన్సువాడ నియోజకవర్గ టికెట్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మరోసారి వరించింది. ఈసారి పోచారం భాస్కర్‌రెడ్డి బరిలో నిలుస్తారని ప్రచారం జరిగినా.. చివరకు తానే పోటీచేస్తున్నట్టు పోచారం శ్రీనివాస్‌రెడ్డి గతంలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకే టికెట్ కేటాయిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. 1994 నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని పేరుగాంచారు.

బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోచారం శ్రీనివాస్ రెడ్డికే మళ్ళీ టికెట్ కేటాయించడం పట్ల వివిధ మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచారు. తెలంగాణలో ఆదర్శంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి దూసుకుపోతున్న పోచారం ఈసారి మరింత భారీ మెజార్టీతో గెలుపొందనున్నట్లు దీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాల్త్య విఠల్ మండల పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంది మల్లేష్ నాయకులు తదితరులు హాజరయ్యారు.

మూడోసారి..

బోధన్ టికెట్ మళ్లీ షకీల్ ఆమేర్‌కే

నవతెలంగాణ-బోధన్



రాష్ట్రంలో ఎన్నికల వేడి ప్రారంభమైంది. సోమవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో నిలిచే అభ్యర్థులను ప్రకటించారు. అందులో బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్‌కు బిఆర్ఎస్ టికెట్ కేటాయించినట్లు ప్రకటించారు. దాంతో ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ముచ్చటగా మూడోసారి అధికార పార్టీ తరఫున బరిలో ఉండనున్నారు. బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లికి చెందిన మహమ్మద్ ఆజాం, శాగుప్త ఆదిబ్ దంపతుల కుమారుడు మహమ్మద్ షకీల్ ఆమేర్, ఆయన సతీమణి ఆయేషా ఫాతిమా సైతం ఆయేషా ఫాతిమా వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజాసేవలో ఉన్నారు. వారికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు సంతానం. రాజకీయ నేపథ్యం లేనప్పుడు సైతం ఆయన నిరుపేదలకు తన వంతు సేవలు అందించారు.

మాజీమంత్రిపై 2 సార్లు విజయం..

ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిపై రెండుసార్లు విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ తరఫున పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పై 1400 లకు పైగా ఓట్ల ఆదిత్యంతో గెలుపొందారు. 2018లో జరిగిన తెలంగాణలో ముందస్తు ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి రెండోసారి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి పై 8 వేలకు పైచిలుకు ఓట్ల అధికంతో విజయం సాధించారు. అలాగే త్వరలోను జరిగే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించారు. 2016 మే నుండి 2018 సెప్టెంబర్ వరకు ఆయన తెలంగాణ శాసనసభ మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ గా పనిచేశారు.

మాస్ లీడర్‌కు మరోసారి టికెట్

నాలుగుసార్లు ఎమ్మెల్యే, మూడు నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించిన బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాస్ లీడర్‌గా పేరుగాంచిన టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మరోసారి టికెట్ ఖరారు చేసింది. ఈ సారి రూరల్ బరిలో ఆయన కుమారుడు బాజిరెడ్డి జగన్ నిలుస్తారని పలువురు భావించిన ప్పటికీ అధిష్టానం తండ్రి వైపే మొగ్గు చూపింది. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. నక్సలైట్ల తూటాతో గొంతు స్వరపేటిక దెబ్బతిన్నా.. ఎట్టకేలకు హతమార్చాలనే ఉద్దేశంతో అనాడు మందుపాతర పేలి త్రుటిలో తప్పించుకున్నారు. తన కారును లారీ ఢీ కొట్టడంతో ఎడమ దవడ పగిలిపోయినప్పటికీ చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో తన ప్రజా ప్రస్థానాన్ని నాటి నుండి నేటి వరకు కొనసాగిసున్నారు. నాలుగోసారి ఎమ్మెల్యేగా ఉన్న బాజిరెడ్డి గోవర్ధన్ మూడు నియోజకవర్గాలు ఆర్మూర్, బాన్సువాడ, నిజామాబాద్ రూరల్‌లో ప్రాతినిధ్యం వహించారు. నిజామాబాద్ రూరల్ లో ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలతో నిత్యం మమేకమయ్యే ఆయనకు మూడు తరాల వారితో అనుబంధం చెక్కు చెదరకుండా నేటి వరకు కొనసాగుతూనే ఉంది.

నక్సలైట్లు టార్గెట్ చేసినా... మొక్కవోని పట్టుదలతో ముందుకు

1991లో సిరికొండ సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనాడు మంత్రి గా ఉన్న శనిగరం సంతోష్ రెడ్డి డీసీసీబీ చైర్మన్‌గా చేస్తానని చెప్పి సంతోష్ రెడ్డి మాట తప్పడంతో సహకార సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. తరువాత ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ అయ్యారు. నక్సలైట్లు టార్గెట్ చేసి రోడ్డు వద్ద మందు పాతరతో ప్రమాదం జరిగింది. మరో మారు నక్సలైట్లు 1994లో కాల్పులు జరిపారు. బుల్లెట్ గొంతులో దిగి కుడి భుజం గుండా బయటకు వెళ్లింది. హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో నెలరోజుల పాటు చికిత్స తీసుకున్నారు. బుల్లెట్ తగిలినందున స్వరపేటిక ఆనాటి నుండి నేటి వరకు దెబ్బతింది. 1995లో అంబాసిడర్ కారులో వెళుతుండగా సిరికొండ- కొండూరు గ్రామల మధ్యలో నక్సలైట్లు మందుపాతర పేల్చారు. ఆ పేలుడు నుంచి తప్పించుకున్నా.. ఒక్కసారిగా పేలుడు జరగడంతో డ్రైవర్ కారు వేగంగా నడిపాడు. కారు మూడు పల్టీలు కొట్టింది. అంబాసిడర్ కారు కావడంతో బతికి బయట పడ్డారు. 1996లో నిజామాబాద్ నగర శివారులోని బోర్గం వంతెనపై లారీ ఢీ కొట్టడంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జైంది. ఈ ప్రమాదంలో ఎడమ దవడ పగిలిపోయింది. నెలల పాటు చికిత్స తీసుకున్నాను. వైఎస్ఆర్ 1999లో సంతోష్ రెడ్డికి నిజామాబాద్ ఎంపీ టిక్కెట్ ఇచ్చి బాజిరెడ్డికి ఆర్మూర్ ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. అర్మూర్ ఎమ్మెల్యేగా గెలిచారు. 2004లో రాజకీయ సమీకరణలతో సంతోష్ రెడ్డి టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్తిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్మూర్ నుంచి పోటీ చేశారు. 2004లో వైఎస్ఆర్ చెప్పడంతో బాన్సువాడలో అసెంబ్లీకి పోటీ చేసి అప్పటి మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిపై గెలుపొందారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గతంలో చంద్రబాబు హయాంలో అమ్మిన ప్రభుత్వ భూములపై వేసిన హౌజ్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారు. పీఏసీ సభ్యుడిగానూ కొనసాగారు. 1988లో వైఎస్ఆర్ ఢిల్లీకి తీసుకెళ్లారు. ఏఐసీసీ కార్యదర్శి జనార్ధన్ పూజారికి బాజిరెడ్డి వివరించారు. 1999, 2004, 2009 ఎన్నికలలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారు. 2014, 2018 లో కేసీఆర్ సహాయ సహకారాలతో వారి ప్రోత్సల్యంతో మరోసారి ఎమ్మెల్యే గా కొనసాగుతున్నారు.

విద్యారంగ సమస్యలపై

గొంతెత్తితే అరెస్టులు దారుణం

నవతెలంగాణ-కంఠేశ్వర్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులను ఈడ్చుకుంటూ తీసుకెళ్తూ అరెస్ట్ చేస్తున్న పోలీసులు

కేసీఆర్ ప్రభుత్వానికి స్మశాన వాటికలపై ఉన్న ప్రేమ సంక్షేమ హాస్టలపై లేదా అని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నించారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిజామాబాద్ కలెక్టరేట్‌ను ముట్టడికి యత్నిం చారు. దీంతో పోలీసులు విద్యార్థి సంఘ నాయకులను ఈడ్చుకెళ్లి అరెస్ట్ చేశారు. విద్యారంగ సమస్యలపై గొంతు ఎత్తితే అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కొ జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్లు సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు. అదేవిధంగా అనేక సంక్షేమ హాస్టల్లు శిథిల వ్యవస్థలో కూలిపోయే పరిస్థితుల్లో ఉన్నాయని అన్నారు. అదేవిధంగా నందిపేట మండలం ఐలాపూర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ 1974లో అప్పటి ముఖ్యమంత్రి వెంగళరా వు హాయంలో శంకుస్థాపన చేసి ప్రారంభించారు. దాదాపుగా 50 సంవత్సరాలు గడుస్తుందని హాస్టల్ భవనం పిల్లర్లు సైతం పెచ్చులు ఊడిపోయాయని ఎప్పుడు కూలిపోతుందన్న భయంతో విద్యార్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్మశాన వాటికల పై ఉన్న ప్రేమ సంక్షేమ హాస్టల్లపై లేదని అన్నారు. భీంగల్ బాలికల హాస్టల్ వసతిగృహం వర్షం పడితే కురవడమే కాకుండా రూమ్ లోనీ కి నీరు వస్తుందని విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వేముల ప్రశాంత్ రెడ్డి రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగా ఉన్న శిథిల వ్యవస్థలో ఉన్న భవనాలకు ఇప్పటివరకు నిధులు కేటాయించకపో వడం దారుణం అని అన్నారు. వెంటనే భవనాల శాఖ మంత్రి వేముల రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిరికొండ ప్రభుత్వ హాస్టల్లు మోడల్ స్కూల్, కాలేజ్ లు చెరువులో నిర్మించడం వల్ల వర్షాలు కురిస్తే విద్యార్థులకు సెలవులు ప్రకటిస్తున్నారని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో టెక్నీషియన్లు లేరని వెంటనే టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. అదేవిధంగా ఆర్మూర్ పట్టణంలో ఎస్టీ హాస్టల్ నిర్మించాలని అన్నారు. బాల్కొండ ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో ఆన్లైన్ విధానాన్ని తీసుకురావడంతో విద్యార్థులు అనాసక్తి చూపడంతో అనేక సీట్లు ఖాళీగా ఉన్నాయని వెంటనే ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. నిజామాబాద్, బోధన్ పట్టణంలోని హాస్టల్స్ కి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ మెంట్లను సకాలంలో విడుదల చేయాలని అన్నారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి అధిక నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్, జిల్లా ఉపాధ్యక్షులు పి మహేష్, నాగరాజు, సహాయ కార్యదర్శిలు విశాల్, దీపిక, జిల్లా నాయకులు జవహర్, నాయకులు అరవింద్, అభిషేక్, గణేష్, శివ, ఆజాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మెస్సేజ్ వచ్చినా.. రుణమాఫీ డబ్బులు రాలే

- రుణమాఫీ డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతులు

నవతెలంగాణ-ఎడపల్లి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రుణమాఫీ చేసినా ఖాతాలో డబ్బు రావడం లేదని రైతులు వాపోయారు. ఫోన్‌లో రుణమాఫీ అయినట్టు మెస్సేజ్ వచ్చినా.. డబ్బులు మాత్రం ఖాతాలో జమకా లేవని ఎడపల్లిలో కెనరా బ్యాంకు వద్దకు రైతులు వస్తున్నారు. అయితే ఖాతాలో డబ్బులు జమకాలేదు.. రాలేదు అంటూ సమాధానం వస్తుందని రైతులు వాపోతున్నారు.

ఏడు రోజులు కావస్తున్నా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు లేవు. 2014 ఏప్రిల్ నుండి 2018 డిసెంబర్ 11వ తేదీ లోపు రైతులు తీసుకున్న క్రాఫ్ లోన్ మాత్రమే మాఫీ అవుతుందని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. తీసుకున్న రుణం మాత్రమే మాఫీ అవుతుంది కానీ వాటికి వడ్డీలు తప్పకుండా కట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందనీ అధికారులు తెలుపుతున్నారు. రైతు రుణమాఫీ డబ్బులు మాఫీ అయ్యాయా అని అధికారులు అడిగితే బ్యాంక్ అధికారులు సమాధానం చెప్పడం లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఎక్కడైనా అని అడుగుతే డబ్బులు రాలేదు వచ్చినప్పుడు చెప్తామని సమాధానం చెబుతున్నారు. రోజువారీగారోజు రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. లక్ష రూపాయల క్రాఫ్టలోన్ ఉన్న రైతులందరికీ రుణమాఫీ చెయ్యని పక్షంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తామని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, శ్రీపతి మల్లేష్ సుదర్శన్, పోశెట్టి, వైద్యనాథ్, గంగాధర్, కార్మిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం కిక్కు.. లక్కీ డ్రా పూర్తి

- జిల్లా వ్యాప్తంగా 102 వైన్స్‌లకు 3759 దరఖాస్తులు
- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన లక్కీడ్రా ప్రక్రియ
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నూతన మద్యం పాలసీ 2023-2025 సంవత్సరాల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీ కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 102 మద్యం షాపులకు గాను మొత్తం 3759 దరఖాస్తులు దాఖలయ్యాయి. అత్యధికంగా 25వ నెంబర్ మానిక్ బండార్ మద్యం దుకాణానికి ఏకంగా 112 దరఖాస్తులు రాగా, 26వ నెంబర్ మోపాల్ మద్యం షాప్ లైసెన్స్ కోసం 102 దరఖాస్తులు రావడం విశేషం. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని వేదిక పైకి ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్‌లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియను ఆద్యంతం ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా రాజీవ్ గాంధీ ఆడిటోరియంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా ఆడిటోరియం వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ, సహాయ కమిషనర్ కిషన్, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.

ఘనంగా నాగుల పంచమి వేడుకలు

నవతెలంగాణ-విలేకరులు

నాగుల పంచమి వేడుకలను మహిళలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ,చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి ఆలయాల్లో పుట్టలో పాలు పోసి ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మహిళలు ఆడపడుచులు తమ అన్నదమ్ములకు, అమ్మ నాన్నకు పాలతో కళ్ళను కడిగారు. ఆడపడుచులకు తోబుట్టువులు అన్నదమ్ములు కట్న కానుకలు అందజేశారు. ఎడపల్లి, నవీపేట్, డిచ్‌పల్లి, వూల్పూర్, మాక్లూర్ మండలాల్లోనూ నాగుల పంచమి వేడుకలు నిర్వహించారు.

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని సలిగంటి రాజనర్సయ్య మందిరాన్ని కర్నాటక ఎమ్మెల్యే శశికల, బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

రేపు ఉద్యోగ మేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 23 న ఉద్యోగ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి అధికారి శ్రీ సిరిమల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేళా ముతూట్ ఫైనాన్స్ ప్రయివేట్ అండ్ ఫ్లిప్‌కార్ట్ వారు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పరిధిలోనే ఉద్యోగాలు ఉంటాయని విద్యార్హత ఎస్ఎస్‌సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, ఎంబీఏ ఆ పైన ఉన్నవారు అర్హులని, వయోపరిమితి 30సం'ల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి గలవారు జిల్లా ఉపాధి కార్యాలయం నిజామాబాద్ జిల్లాలో పాల్గొనాలని పేర్కొన్నారు. వివరాలకు 9581768413, 6305743423, 9959456793 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సిట్టింగులకే సీట్లు

- ప్రశాంత్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించుకుంటాం
- బాజిరెడ్డి గోవర్దన్‌ను 50వేల మెజారిటీతో గెలిపిస్తాం
- జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి హ్యాట్రిక్ కొట్టడం ఖాయం
- షకీల్ ఆమేర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం
- బీఆర్ఎస్ శ్రేణులు
- టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి:బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా వేముల ప్రశాంత్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని హాస కొత్తూర్ చౌరస్తా వద్ద ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో వేల కోట్లతో మంత్రి ప్రశాంతి రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. బాల్కొండలో ప్రశాంత్ రెడ్డి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు మారు శంకర్, ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింత గణేష్ పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్:మూడవసారి బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్దన్‌కు టికెట్ రావడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్దన్‌ను 70 వేలకు పైన మెజార్టీతో గెలిపిస్తామని, మండల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్ , సిరికొండ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆకుల తిరుమల్ , స్థానిక మండల అధ్యక్షులు మధుకర్ రావు, స్థానిక ఎంపీపీ అనూష ప్రేమ్ దాస్, జడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి , సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ గారు, నిజామాబాద్ రూరల్ మండలం వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, ఉప సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

భీంగల్:మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మూడోసారీ ఎమ్మెల్యేగా టిక్కెట్‌ను సీఎం కేసీఆర్ సోమవారం ఖరారు చేస్తున్నట్లు ప్రకటించడంతో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బస్టాండ్ ప్రాంతంలో టపాకాయలు పేల్చి స్వీట్లు పంచకుని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, యంపిపి ఆర్మూర్ మహేష్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నర్సయ్య, మల్లెల లక్ష్మన్, సర్పంచ్‌లు, యంపిటీసిలు, నాయకులు పాల్గొన్నారు.

ఏర్గట్ల:రాబోయే ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ప్రతి పక్షాల అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,ఎంపీటీసీ జక్కని మధుసూధన్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, పత్తిరెడ్డి ప్రకాష్, బర్మ చిన్న నర్సయ్య, బద్దం ప్రభాకర్, నర్ర అశోక్, జైనోద్దీన్, గన్నారపు రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:బాజిరెడ్డి గోవర్దన్‌ను 50వేల మెజారిటీతో గెలిపిస్తామని జక్రాన్ పల్లి ఎంపీపీ కుంచాల విమల రాజు సోమవారం అన్నారు. బాజిరెడ్డి గోవర్దన్ కు టికెట్ ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కుంచాల విమల రాజు మాట్లాడుతూ బాజిరెడ్డి గోవర్దన్ కు నిజాంబాద్ రూరల్ టికెట్ కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలే బాజిరెడ్డి గోవర్దన్ గెలిపిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, మండల కో ఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, కార్యకర్తల పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ రూరల్‌కు ముచ్చటగా మూడోసారి ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పోటీ చేస్తారని ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకుని డిచ్ పల్లి, ఇందల్ వాయి మండల కేంద్రాలలో సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, బిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, చిలువేరి గంగా దాస్, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ముడవ సారి అధికారంలోకి రావడం ఖాయమని, నిజామాబాద్ రూరల్‌లో బాజిరెడ్డి గోవర్దన్‌కు భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాలు గడపగడపకూ వెళ్లి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, మోహన్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సాయిలు, మాజీ మండల అధ్యక్షులు శక్కరి కొండ కృష్ణ, దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య, రూరల్ ఎస్సి సెల్ కన్వీనర్ పాశం కుమార్, సిహెచ్ దాస్, అరటి రఘు, సంజీవ్ రెడ్డి ,అంబర్ సింగ్, కచ్చకాయల శ్రీనివాస్, పార్టీ ఉపాధ్యక్షులు బీరిష్ శేట్టి, మోహమ్మద్ యూసుఫ్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్ పాల్గొన్నారు.

ధర్పల్లి :రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ ను అధిష్టాన టికెట్ ప్రకటించడంపై హర్షం వెక్తం చేస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ,కార్యకర్తలు సోమవారం మధ్యాహ్నం అందరు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పెద్ద ఎత్తున చేరుకొని టపాసులు కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఓటమి ఎరుగని తమనాయకునికి శుభాకాంక్షలు తెలిపారు,అలాగే తమ నాయకునిపై నమ్మకంతో టికెట్ అందించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు,అధిష్టానం అందించిన ఏటికెట్ సందర్భంగా తమ నాయకుడు బాజిరెడ్డి గోవర్దనకు భారీ మెజారిటీతో జెలిపించుకొని హ్యాట్రిక్ కొట్టుతామని అన్నారు,రానున్న మా నాయకునికి ఈసారి బెర్త్ ఖాయమని అన్నారు,బిసి నాయకునిగా పేరున్న మనాయకుని తప్పక ఈసారి మంత్రిగా చూస్తామని అన్నారు. ఇప్పటికే అనేక అభివృద్ధి చేసిన తమ నాయకునికి హ్యాటీ విజయాన్ని అందించి మరింత అభివృద్ధి సాధించుకుంటామని అన్నారు, కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోపాల్: మూడవసారి బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్దన్‌కు టికెట్ రావడంతో సీఎం కేసీఆర్ ధన్యవాదాలు తెలుపుతూ, మంచిప్ప గ్రామంలో ఘనంగా నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధార్థ, ఉప సర్పంచ్ జగదీష్, కో ఆప్షన్ అజీమ్, మంచిప్ప గ్రామ శాఖ అధ్యక్షులు గాంధారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ:సిరికొండ ముద్దుబిడ్డ బాజిరెడ్డి గోవర్దన్‌కి రానున్న ఎన్నికలలో మళ్ళీ రూరల్ నుండి బరిలో అవకాశం కల్పించడంతో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్వీట్ లు పంచుకొని ఆలింగనం చేసుకున్నారు. మూడవసారి రురల్ లో బాజిరెడ్డి గెలుపు ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు.

బోధన్: భారత రాష్ట్ర సమితి రాబోయే శాసనసభ ఎన్నికలలో భాగంగా బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవసారి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కు టికెట్ కేటాయించడంతో సోమవారం బోధన్ మండలంలోని సాలురా, హూన్సా, సిద్దాపూర్, జాడి జమాల్పూర్ గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేలుస్తూ, సీట్లు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. మూడోసారి కూడా ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ , కేజీ గంగారం, శివకాంత్ పటేలూ, సురేష్ పటేల్, సరిడే సాయిలు, మౌలా, సాయిలు, లక్ష్మణ్, మజార్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్:మండలంలోని గుంజ్లి, మాక్లూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు సిట్టింగ్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి టిక్కెట్ రావడంతో టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

వర్ని: రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ అభ్యర్థిగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని ప్రకటించడం మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.


వర్నిలో టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకుంటున్న నాయకులు


జక్రాన్‌పల్లిలో..


మోపాల్‌లో..


కమ్మర్‌పల్లిలో..


డిచ్‌పల్లిలో..


మాక్లూర్‌లో..


నిజామాబాద్‌రూరల్: క్యాంపు ఆఫీస్‌వద్ద


ఏర్గట్లలో..


సిరికొండలో..

చలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

చలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయాలని ప్రగతిశీల కూరగాయల మార్కెట్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.మోహన్ అన్నారు. (తెలంగాణ ప్రగతిశీల మిల్, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం శివకుమార్, మోహన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ శ్రద్ధానంద్ గంజ్ కూరగాయల మార్కెట్‌లో పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల ను పర్మనెంట్ వేయకపోవడం, నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈనెల 29 న, ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ధర్నాలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం కోరారు. కార్యక్రమంలో హమాలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజు. గంగాధర్ ఫెరోస్ ఈ సూఫ్ మల్లేష్ రమేష్ సంజు రైస్ దరి లక్ష్మణ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీసి ఇచ్చి పంపించాలి

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

విద్యార్థిని ఫీజు చెల్లించకపోతే టీసి ఇచ్చి పంపించాలి కానీ బైక్ ఎక్కించుకొని నగరం అంత తిప్పడం ఏంటని టిఎంఆర్పిఎస్ నగర అధ్యక్షుడు సుధాకర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోసాని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పాఠశాల ముందు నిలబడి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బీబీసీ పాఠశాల యజమాని ప్రవీణ్, పాఠశాలలో చదువుతున్న విద్యార్థినికి పాఠశాలలో ఫీజు చెల్లించకపోతే వారి తల్లిదండ్రులను స్కూలుకు పిలిపించి మాట్లాడాలని అన్నారు. ఒక విద్యార్థినిని బైక్ పై ఎక్కించుకొని నగరమంతా తిప్పడం ఏంటని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో టిఎమ్మార్పిఎస్ మహిళా సభ్యులు అందరూ పాల్గొన్నారు.

సీఎంకు ధన్యవాదాలు తెలిపిన అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్


సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బిగాల

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే గణేష్ బిగాలని ఖరారు చేయడంతో సోమవారం ప్రగతి భవన్‌లో కేసీఆర్‌ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. 60 ఏండ్ల పాలనలో జరగని అభివృద్ధి ని 9 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో, మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహకారం తో నిజామాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత స్థానంలో ఉందని ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు. నిజామాబాద్ నగరంలో చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు, బీఆర్ఎస్ పార్టీ క్షేత్ర స్థాయిలో పటిష్టతకు కృషి చేయడంతో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరి సహకారంతో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో మూడోసారి గులాబీ జెండా ఎగురవేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.

కమ్మర్‌పల్లి తహసిల్దారుగా రమేష్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

కమ్మర్ పల్లి మండల నూతన తహసిల్దార్ గా రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అదిలాబాద్ జిల్లా నుంచి పదోన్నతిపై ఆయన కమ్మర్ పల్లి తహసిల్దారుగా వచ్చారు. ఇప్పటివరకు తహసిల్దార్ కొనసాగిన సురేష్ ఎల్లారెడ్డి తహసిల్దారుగా బదిలీపై వెళ్లారు. నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ ను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

హాస కొత్తూర్‌లో సంత ప్రారంభం


సంతను ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని హాస కొత్తూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వారంతపు సంతను సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల, సమీప గ్రామాల ప్రజల సౌకర్యార్థం గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో గ్రామంలో ప్రతి సోమవారం వారంతపు సంతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంతకు అన్ని రకాల కూరగాయలు, పండ్లు, బట్టలు, ఇతర వ్యాపార వర్తకులు తమ దుకాణాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వసంత్, సభ్యులు గంగారం, చుక్కారి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యురాలు నోముల సుమలత, కుందేటి పుష్ప, పంచాయతీ కార్యదర్శి నరసయ్య గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి నాగేష్‌రెడ్డి అప్లికేషన్ దాఖలు

నవతెలంగాణ - మోపాల్


దరఖాస్తు అందజేస్తున్న నగేష్‌రెడ్డి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాటిపల్లి నగేష్‌రెడ్డి గాంధీ భవన్‌లో సోమవారం అప్లికేషన్ దాఖలు చేశారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ తెలిపారు.

మూట్ కోర్టు పరీక్ష ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో మూట్ కోర్ట్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. లా ఫైనల్ ఇయర్ విద్యార్థులకి మూట్ కోర్టు పరీక్షలు ఈనెల 25 వరకు జరుగనున్నాయి. మూడు అంశాలలో సమస్యలు ఇవ్వడం జరిగిందని, సివిల్ లా, క్రిమినల్ లా, కాన్స్టిట్యూషన్‌లా తో పాటుగా ప్లీడింగ్, డ్రాఫ్టింగ్, కోర్ట్ అబ్రేవేషన్ అంశాలపై సమస్యలను ఇచ్చారు. ఈ పరీక్షలకు ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ సీనియర్ అడ్వకేట్ నిజామాబాద్ రమాగౌడ్ వ్యవహరించారు. ఇంటర్నల్ ఎగ్జామినర్‌గా డాక్టర్. బి. స్రవంతి వ్యవహరించాగా పూర్తి పరీక్షలకు ప్రిన్సిపల్, హెచ్.ఓ.డి. డాక్టర్ కె ప్రసన్నారాణి, చైర్‌పర్సన్ బిఓఎస్. డా.జెట్లింగ్ ఎల్లోసా సహకారంతో నిర్వహించారు. కాంటాక్ట్ అధ్యాపకురాలు నాగజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

శివాలయ అభివృద్ధి పనుల పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి


పనులను ప్రారంభిస్తున్న స్పీకర్


నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని నాగేంద్ర పురం గుట్టపై శివాలయం నిర్మాణ అభివృద్ధి పనులను సోమవారం శాసనసభాపతి బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిగా కావాలని కోరుకున్నారు. ఆలయ నిర్మాణనికి ముందుకు వచ్చిన బిల్డర్ రాజశేఖర్ దంపతులను సన్మానించారు. అదే సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభ్యుల జాబితా ప్రకటించడంతో అందరూ ఆనందం వ్యక్తం చేశారు. అంతకుమునుపు బసవలింగ అవధూత్ మహారాజ్ ఆలయ అభివృద్ధి పనులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు సర్పంచ్ హనుమంతు, విశాల్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో ఎక్కడ చూసినా రోడ్లన్నీ గుంతలే

బెంగళూరు నార్త్ ఎమ్మెల్యే మునిరాజు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మునిరాజు

నిజామాబాద్ అనగానే నేను ఏదో ఊహించాను.. ఇక్కడికి వచ్చి చూస్తే రోడ్లు అతి దారుణంగా ఉన్నాయని బెంగళూరు నార్త్ ఎమ్మెల్యే ఎస్.మునిరాజు అన్నారు. నగరంలోని ఖిల్లా రామాలయ మండలంలో బూత్ స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బెంగళూరు నార్త్ ఎమ్మెల్యే ఎస్ మునిరాజు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనపాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.మునిరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువస్తుందన్నారు. వాటిని బూత్ స్థాయి కార్యకర్తలు కిందిస్థాయి వరకు నగరంలో అభివృద్ధి శూన్యం ఎక్కడ చూసినా రోడ్లు గుంతలు మయంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన గాడి తప్పిందన్నారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముద్ర యోజన తో స్ట్రీట్ విండర్స్ ఎంతోమంది లబ్ది పొందారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పేదలను పట్టించుకోవడం లేదన్నారు, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు బొంద పెడతరన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్టా వీరేందర్, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, కార్పొరేటర్ ఇల్లందుల మమతా ప్రభాకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు మెట్టు విజయ్, బంటు రాము, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదూరు నాగరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

సహచట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఎంఇఓ ను సస్పెండ్ చేయాలి

పిడిఎస్‌యూ డిమాండ్

నవతెలంగాణ-ధర్పల్లి



సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న దర్పల్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారంమండల విధాధికారి కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలోని ఉన్న ప్రైవేట్ పాఠశాలల సమాచారం కోసం దరఖాస్తు చేసిరెండు నెలలు గడుస్తున్నా సమాచారం ఇవ్వకుండా, కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ విషయంపై సోమవారం వెళ్లి అడిగితే సంబంధం లేనివిధంగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి అసలు మీరు దరఖాస్తు చేసుకున్నారా! అనే సందేహంతో మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతూ సమాచార చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. నిర్లక్ష్యం చేస్తున్న ఎంఈఓపై చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీగా రఫీయోద్దీన్

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీగా లింగంపేట్ గ్రామానికి చెందిన రఫీ యొద్దీన్ నియమిస్తూ రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షోహెల్ నియామక పత్రం అందజేశారు. పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మైనార్టీల పక్షాన నిలబడి నాయకుడు అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మదన్‌మోహన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి మొహ్మద్ సాజిద్, జొన్నలు రాజు, ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు అజర్, లింగంపేట్ టౌన్ యూత్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డు ఇన్‌చార్జి సుప్పల రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు గుణపాఠం చెబుతాం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

గజ్వేల్ లో ఓటమి భయంతో నే కేసీఆర్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నారని అక్కడ ప్రజలను మోసం చేసి మళ్ళీ ఇక్కడ ప్రజలను మభ్యపెట్టడానికి కామారెడ్డి వస్తున్నారని ఓబీసీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బైండ్ల పోచన్న ఆరోపించారు. సోమవారం ఎల్లారెడ్డిలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కామారెడ్డి ప్రజలు తెలివైన వారని కేసీఆర్ మాయ మాటలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే ఇక్కడికి వస్తున్నారని, ఎల్లారెడ్డిలో జాజల సురేందర్‌కు, కామారెడ్డి లో కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

విద్యారంగానికి అధిక బడ్జెట్

- బాలికల ఉన్నత విద్యకు ప్రభుత్వం పెద్దపీట
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాష్ట్రంలో అనేక గురుకులాలను ఏర్పాటు చేస్తుందని, ముఖ్యంగా బాలికల గురుకులాలు ప్రారంభించి బాలికల ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కామారెడ్డి జిల్లా పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో సోమవారం మన ఊరు మన బడిలో భాగంగా ఒక కోటి ఎనభై ఆరు లక్షలతో నూతన తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంతకుముందు ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలోఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోనే విద్యను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ముందుకు వెళు న్నారని అన్నారు. 2014 -2015 సంవత్సరం బడ్జెట్లో విద్యా వ్యవస్థకు తొమ్మిది వేల కోట్లు కేటాయిస్తే 2023-24 సంవత్సరం బడ్జెట్లో ఇరవై తొమ్మిది వేల కోట్లు విద్యా శాఖ కు కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 1571 గురుకులలను జూనియర్ కాలేజ్‌గా అప్‌గ్రేడ్ జేసినట్లు చెప్పారు. అలాగే 85 డిగ్రీ కాలేజీలు, 5 పిజి



మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కాలేజ్ లు, 2 లా కాలేజ్‌లు గురుకులలో ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బాలికల విద్య కొరకు ప్రతేక చొరవ చూపినట్లు తెలిపారు. దీనికి ఉదాహరణ 85 డిగ్రీ కాలేజీలలో 52కు కాలేజీలు బాలికలవే కావడం ప్రతేక్ష్య నిదర్శనం అన్నారు. గురుకులలో ఒకొక్క విద్యార్థి పై ప్రభుత్వం ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాలను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 26000 పాఠశాలలకు మన ఊరు మన బడి పథకంలో 7 వేల కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. దీన్ని మూడు విడతలుగా ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తరగతి గదులు ఇంగ్లీష్ మీడియంలో విద్య ను అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వనిదే అని కొనియాడారు. ఎంపీపీ వినతి మేరకు పెద్దకొడపగల్ మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆరు అదనపు తరగతి గదులను మంజూరు వెంటనే ఇచ్చినట్లు సమావేశంలో ప్రసంగిస్తూ విద్య శాఖ కమిషనర్ దేవసేన కు ఆదేశాలు ఇచ్చారు. అలాగే పాఠశాల మైదానం అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని మన ఊరు మన బడి చైర్మన్ శ్రీధర్ రెడ్డికి సూచించారు.అంతకుముందు ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య వ్యవస్థకు పెద్ద పీట వేస్తుందన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో గతంలో మూడు గురుకులాలూ ఉంటే తెలంగాణా రాష్టం వచ్చిన తరువాత మరో నాలుగు గురుకులలు ఏర్పాటు చేసినట్లు సమావేశంలో తెలిపారు. అంతే అంతే కాకుండా వాటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసినట్టు తెలిపారు. బాలిక విద్యలయాలను కూడా జూనియర్ కళాశాలలుగా మార్చినట్టు తెలిపారు. నూతనంగా ఏర్పడిన పెద్దకొడప్‌గల్ మండలంలో ఎక్కువగా గిరిజనులు నివాసం ఉండే మండలం కబ్బాటి ఇక్కడ కూడా జూనియర్ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బిచ్కుంద డిగ్రీ కళాశాలలో పిజి సెంటర్ ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంత విద్యార్థులు పట్టణాలకు వెళ్ళవలసిన అవసరం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెనుక బడిన ప్రాంతానికి వచ్చినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం స్థానికి ఎంపీపీ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తమ మనడలంలోని పలు గ్రామాల నుండి పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారని పేద విద్యార్థులు స్థోమత లేక ఉన్నత చదువులకు దూరమవుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకుని తమ మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. అంతే కాకుండా ఉన్నత పాఠశాలకు మరో ఆరు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ రగోత్తమ్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ దఫెదర్ శోభ రాజు, విద్య శాఖ కమిషనర్ దేవసేన, వాకాటి కరుణ, కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, జడ్పిటిసి చంద్రబాబు, కో ఆప్షన్ నెంబర్ జాఫర్ష, కండరావ్ పటేల్, శివకుమార్ పటేల్, చిప్ప రమేష్, ప్రేమ్ సింగ్, చంద్రకాంత్, విట్టల్, హనుమంత్ రెడ్డి జుక్కల నియోజకవర్గ జడ్పిటిసీలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పాఠశాల పూర్వ విద్యార్థులు, మండల ఉపాధ్యాయులు, విద్యార్థులు. మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కుంటలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-పిట్లం



బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని కంబాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కంబాపూర్ గ్రామానికి చెందిన మందారపు రాజు (30) ఆదివారం ఉదయం బహిర్భూమికి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబీకులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీ లభించలేదు. కాగా సోమవారము గ్రామ పొలిమేరలో గల బ్రాహ్మణ కుంటలో శవమై తేలడంతో స్థానికులు గమనించి కుటుంబీకులతో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రి బాన్సువాడకు తరలించారు.

ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలి

- మంత్రికి, ఎంపీకి కాయితీ లంబాడాల వినతి



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాయితీ లంబాడాలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కాయితీ లంబడాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చారని, అది ఇప్పటి వరకు అమలు చేయలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి కి తీసుకెళ్లి అమలు చేసే విదంగా కృషి చేయాలని కాయితీ లంబడాలు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని, ఎంపీ బీబీపాటిల్‌ను కోరారు. మండల కేంద్రంలో తరగతి గదుల ప్రారంభోత్సవనికి సోమవారం విచ్చేసిన వీరికి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన వారు.. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసీ చంద్ర బాగా,మండల యూత్ అధ్యక్షుడు రాజేందర్, ఉప అధ్యక్షులు నరేష్,తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కామర్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఆహ్వానం

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్, కామారెడ్డి నందు కామర్స్ సబ్జెక్టు బోధించుటకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాధిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన, ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 24వ తేదీన కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూ, డెమోకు సంబంధిత సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలి

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నందరమేశ్.. ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవార్డు పొందడం పట్ల పెద్దమ్మ ఆలయం కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మన్, ముదిరాజ్ సంఘము సభ్యులు సోమవారం శాలువాతో ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నతమైన సేవలు నిర్వహిస్తూ, ప్రజల పక్షాన ఉత్తమ ప్రభుత్వ సేవలు అందిస్తున్న నంద రమేష్‌కు అవార్డు రావడం సంతోషం అని, ప్రజలకు మరిన్ని సేవలు అందించి అవార్డులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ పెద్దమ్మ ఆలయ అధ్యక్షులు పున్న లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం సభ్యులు పున్న రాములు, కడారి రమేష్, పురుషోత్తం, నాగరపు ఎల్లయ్య, గాలయ్య, రాజేందర్, రవి రాజు ,తదితరులు పాల్గొన్నారు

నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని చుక్కాపూర్ గ్రామ చెరువులో రజక కులస్తుల దైవమైన మడివేలు మాచయ్య మహారాజు నూతన దేవాలయ నిర్మాణానికి సోమవారం కామారెడ్డి బిజెపి ఇన్చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు సంగు నరేష్ దేవనర్సు వెంకటరమణారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి కార్యకర్తలు చుక్కాపూర్ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ- రామారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు జాజాల సురేందర్ మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీకి వస్తున్నందున, లబ్ధిదారులతోపాటు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి విజయం చేయాలని ఎంపీపీ దశరథ్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-విలేకరులబృందం

నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. టపాసులు పేల్చి.. మిఠాయిలు పంచిపెట్టారు. ఎల్లారెడ్డికి ఎమ్మెల్యే జాజాల సురేందర్, బాన్సువాడకు స్పీకర్ పోచారం, జుక్కల్‌కు ఎమ్మెల్యే హన్మంత్ షిండే, కామారెడ్డిలో సీఎం కేసీఆర్ పోటీ చేస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

గాంధారి : గాంధారి మండల కేంద్రంలో కామారెడ్డి-బాన్సువాడ ప్రధాన రహదారిపై బాణాసంచా కాల్చి సంబరాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధా బలరాం, జడ్పిటిసి సభ్యుడు శంకర్ నాయక్, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, గాంధారి సొసైటీ చైర్మన్ సాయికుమార్, ముద్దెల్లి సొసైటీ చైర్మన్ సజ్జనపల్లి సాయిరాం, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యం, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు మండల కేంద్రానికి తరలివచ్చి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబురాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దివిటి రమేష్ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి లింగంపేట్ సింగిల్ విండో చైర్మన్ కుచనపల్లి దేవేందర్‌రెడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బండి రాజయ్య ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు గ్రామ కమిటీ



రామారెడ్డిలో..



తాడ్వాయిలో..

అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: మండలంలోని రెడ్డిపేట్, రామారెడ్డిలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించడంతో శ్రేణులు టపాకులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి బి ఆర్ ఎస్ అభ్యర్థిగా జాజాల సురేందర్ ను ప్రకటించడంతోపాటు కామారెడ్డి నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ పోటీ చేయడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ రవీందర్రావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రవీణ్ గౌడ్, కాసర్ల రాజేందర్, పోతూ నూరి ప్రసాద్, పడిగెల శ్రీనివాస్, భానూరి నర్సారెడ్డి, రమేష్ రెడ్డి, గౌస్, దత్తాద్రి, పాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: సదాశివనగర్ మండల కేంద్రంలో నందీవిగ్రహం వద్ద బి.ఆర్. యస్ నాయకులు సోమవారం సంబరాలు చేపట్టారు. సురేందర్‌కు మళ్లీ టికెట్ ఇచ్చిన సందర్భంగా బిఆర్‌యస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేపట్టారు. నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్‌యస్ మండల అధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్ రెడ్డి, గిరిజన నాయకు డు శీను నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సింగిల్ విండో చైర్మెన్ బి.ఆర్. యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: తాడ్వాయి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు చేపట్టారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్ది మహేందర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుగం సాయి రెడ్డి, గ్రామ సర్పంచ్ బండారు సంజీవులు, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పోలీస్ గోపాలరావు, రైతుబంధు గ్రామ అధ్యక్షులు రామ్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమకొండ: దోమకొండ మండల కేంద్రం లోని గాంధీ చౌరస్తా వద్ద మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రావు, జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు బైక్ ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గం లో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కెసిఆర్ పోటీ చేస్తానని ప్రకటించడంతో ప్రభుత్వం విప్ గంపగోవర్ధన్ ఆదేశాల మేరకు గ్రామంలో ప్రధాన విధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ శారదా, సీడీసీ చైర్మన్ నర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్, రైతు బంధు మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సర్పంచ్ అంజలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గాంధారిలో..



లింగంపేట్‌లో..

నాగుల పంచమి వేడుకలు



గాంధారిలో..

నవతెలంగాణ-విలేకరులు

మద్నూర్:జిల్లా వ్యాప్తంగా నాగపంచమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా అన్నతమ్ముళ్లకు అక్కాచెల్లెల్లు పాలతో కండ్లు కడిగారు. మద్నూర్ మండలంలో సోమవారం నాగపంచమి పండుగను ప్రజలంతా ఉత్సాహంగా ఘనంగా నిర్వహించుకున్నారు.

నాగుల పంచమి వేడుకలు

గాంధారి :గాంధారి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం నాగులపంచమి పండుగను పురస్కరించుకొని మహిళలు యువతులు చిన్నారులు ఆలయంలో పుట్టలకు పాలు పోసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని శివాలయాల్లో జనం పోటెత్తారు. ఆడపడుచులు అన్నదమ్ములకు కండ్లు కడగడం ఆనవాయితీగా కొనసాగుతుంది. పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాల కేంద్రాల్లో జింగురు సురేష్, పత్తి రమేష్ లు ఆవుపాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు.

సదాశివనగర్: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నాగుల పంచమి వేడుకలు చేపట్టారు. పలు చోట్ల ప్యాలాల బట్టీలు వెలిశాయి.

నవీపేట్: మండలంలో నాగుల పంచమి సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ ముత్యాలమ్మ ఆలయంలో మహిళలు, యువతులు పిల్లలతో కిటకిటలాడింది. పుట్టలో పాలు పోసి నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. సోదరీమణులు సోదరుల కండ్లను పాలతో కడిగి మిఠాయిలు తినిపించారు.

సంక్షేమ హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలను, సంక్షేను వసతి గృహాలు, కేవీబీవీలకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రమోహన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్ల ఉపాధ్యక్షుడు షేక్ అల్తాఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలను వెంటనే అందించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అదేవిధంగా విద్యారంగంలో ఖాళీగా ఉన్నా టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు పి.రాహుల్, ఎల్.సచిన్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

టీపీసీసీ ఇన్‌చార్జి కార్గేను కలిసి సర్పంచ్



కార్గేతో మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ- రామారెడ్డి

మండలంలోని పోసానిపేట్ గ్రామ సర్పంచ్ సోమవారం గాంధీభవన్లో తెలంగాణ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ కార్గేను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బూత్ లెవెల్ నుండి కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి, బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల్లో ఉండి ప్రచారం చేయాలని, గడపగడపకు కాంగ్రెస్ను తీసుకెళ్లాలని సూచించారని అన్నారు.

జీతం పెంచేలా న్యాయం చేస్తాం

- తనను కలిసిన వారితో స్పీకర్ పోచారం



స్పీకర్‌కు వినతిపత్రం అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

'సీఎం కేసీఆర్‌తో మాట్లాడి మీ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తా. జీతం మాత్రం ఖచ్చితంగా పెంచుతామని' స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చినట్టు ఫీల్డ్ అసిస్టెంట్‌లు తెలిపారు. సోమవారం స్పీకర్‌ను కలిసి తమ సమస్యలపై ఫీల్డ్ అసిస్టెంట్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి. కొండయ్య, ఉపాధ్యక్షుడు హసేన్, కార్యదర్శులు లక్ష్మణ్, బాగయ్య, బాలరాజ్, గంగారం,జీవన్, హనీఫ్ బాన్సువాడ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మద్దికుంట ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట లో వెలిసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్డి పెట్ తాండకు చెందిన భూక్య దేవు, లలిత, కుమారులు మని కృష్ణ, రిషి నాయక్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా ఆలయంలో సందర్శకుల, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో గుడుంబా ఘుమఘుమలు

నవతెలంగాణ-రామారెడ్డి



గుడుంబా, కల్తీ సారా తో ప్రజల ఆరోగ్యాలతో పాటు ఆర్థిక స్థితిగతులు చిన్నాభిన్నమవుతున్నా యని ప్రభుత్వం గుడుంబా తో పాటు కల్తీ సారాను నిషేధిస్తూ, కఠిన చర్య చేపట్టింది. అయినా మండలంలో గుడుంబా గుమగుమలు వస్తూనే ఉన్నాయి. రాబోయే పండగలకు, ఫంక్షన్లకు గుడుంబా తయారు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువై, అవగాహన చేయవలసిన అధికారులు కనిపించకపోవడంతో, వ్యవసాయ క్షేత్రాల వద్ద నిర్భయంగా గుడుంబా తయారు చేస్తున్నారు. వెంటనే ఎక్సైజ్ అధికారులు స్పందించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గుడుంబా తయారీని అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

అంతర్గత విబేధాలు లేకుండా పనిచేయాలి

నవతెలంగాణ-తాడ్వాయి

బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కర్ణాటక రాష్ట్రం దవనగిరే జిల్లా హరిహర్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే హరీష్ పిలుపునిచ్చారు. తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన వర్క్‌షాప్ కార్యక్రమంలో భాగంగా బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీలో కార్యకర్తలు ఎలాంటి అంతర్గత భేదాలు లేకుండా బిజెపి విజయం కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి రామ్ రెడ్డి,పైల కృష్ణారెడ్డి, నాయకులు బాపురెడ్డి, లింగారావు, తాడ్వాయి మండల బిజెపి అధ్యక్షులు వెంకట్రావు, నాయకులు రవీందర్ రావు, సంతోష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మైపాల్ యాదవ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి తహసీల్దార్‌గా సురేశ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల తహశీల్దార్ గా సోమవారం సురేష్ బాధ్యతలు స్వీకరించారు. యూ సురేష్ గతంలో బీర్కూర్ మండల తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు. బదిలీపై ఎల్లారెడ్డికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డి తహశీల్దార్‌గా చేసినా సుధాకర్ బదిలీపై లింగంపేట్ మండలానికి వెళ్లారు.

ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకున్న వీజీ గౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

కొత్త పెట గ్రామానికి చెందిన సత్యమోళ్ళ శ్రీనివాస్ గౌడ్ వైద్యంకోసం లక్షరూపాయల సీఎం రిలీఫ్ ఫండ్‌ను మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ మంజూరుచేయించి ఆదుకున్నారు. శ్రీనివాస్‌గౌడ్‌కు అనారోగ్యం కారణంగా ప్రవేట్ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యి ట్రీట్ మెంట్ కోసం ఎక్కువ డబ్బులు ఖర్చు అయ్యిందని గౌడ నాయకుడు జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్‌ని ఒప్పించి వీజి గౌడ్ లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లబ్ధిదారుడికి అందజేశారు. గౌడ నాయకులు, కొత్తపేట సర్పంచ్ లావణ్య ప్రవీణ్ గౌడ్ విజి గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

ఉచితంగా ఆవుపాల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

నాగుల పంచమి పర్వదినం సందర్భంగా సోమవారం పట్టణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఖాందేష్ మాతృమూర్తి ఖాందేష్ గంగుబాయి ఆధ్వర్యంలో పట్టంలోని జిరాయత్ నగర్ లో గల వారి ఇంటివద్ద సోమవారం ఆవుపాలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాదాపు 480 మంది ప్రజలకు, భక్తులకు ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కౌన్సిలర్, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, లీగల్ కౌన్సిల్ మెంబర్, ప్రముఖ మహిళా న్యాయవాది సంగీత ఖాందేష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తమ కుటుంబ సభ్యులం నాగుల పంచమి సందర్భంగా ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాందేష్ సత్యం, కుటుంభ సభ్యులు ఖాందేష్ గంగు బాయ్, ఖాందేష్ నరేందర్, ఖాందేష్ సురేష్, ఖాందేష్ విశ్వతేజ, ఖాందేష్ వెంకట వైభవ్, ఖాందేష్ నాగలత తదితరులు పాల్గొన్నారు.

కురుమ గొల్ల యాదవులు ఆర్థికంగా బాగుపడాలి

● ఎంపీపీ కే శ్రీనివాస్

నవతెలంగాణ ఎడపల్లి

కురుమ గొల్ల యాదవులు ఆర్థికంగా బాగుపడాలన్నదే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మమని ఎంపీపీ కే శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జానకంపేట గ్రామంలో సోమవారం పదిమంది కురుమ, గొల్ల యాదవ లబ్ధిదారులకు రెండవ విడతలో గొర్రెలు మంజూరు కాగా ఎంపీపీ కే శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉపాక్షరాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎడపల్లి పశువైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సందీప్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ రెడ్డి మాట్లాడారు గొర్రెలను కాపాడుకుంటే ఆర్థికంగా బాగుపడతారని వారన్నారు. కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది కళ్యాణి, జానకంపేట బి ఆర్ఎస్ గ్రామ. మాజీ అధ్యక్షులు. ఎంబ రాజేశ్వర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైద్యాధికారి సందీప్ రెడ్డిని గొల్ల యాదవ పెద్దలు ఘనంగా సన్మానించారు.

వరి పంట పరిశీలన



పంట పొలాలను పరిశీలిస్తున్న మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని వన్నెల్ బి గ్రామంలో సోమవారం వరి పంటను పరిశీలించి రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పైరు ప్రస్తుతము 20 నుండి 35 రోజుల వ్యవధి ఉన్నదని ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో అవసరానికి మించి యూరియా వాడవద్దని తెలిపారు. మోతాదుకు మించి యూరియా వాడడం వల్ల చీడపీడల ఉధృతి ఎక్కువ అవుతుందని తెలిపారు. మొగి పురుగు ఉధృతి గమనించి కార్టప్ హైడ్రా క్లోరైడ్ ఇమామెక్టిన్ బెంజయిట్ గుళికలు ఎకరానికి మూడు కిలోలు లేదా క్లోరాంత్ర నిలిప్రోల గుళికలు నాలుగు కిలోలు ఎకరానికి చల్లుకోవాలని అన్నారు. అగ్గి తెగులు ఉంటే ఐసోప్రోతయోలిన్ 300 మిల్లీలీటర్లు ఎకరానికి లేదా పైరా క్లోస్ట్రోబిన్ 400 ఎంఎల్ ఏదైనా ఒకదానిని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్ రెడ్డి ,ఉపసర్పంచ్ నాగులపల్లి కిషన్,ఏఈఓ నిహారిక రైతులు పాల్గొన్నారు.

వైద్యులు మధుశేఖర్ కు సన్మానం



మధుశేఖర్‌ను సన్మానిస్తున్న తెలంగాణ ఆల్ పెన్షనర్ అసోషియేషన్

నవతెలంగాణ ఆర్మూర్

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు మధు శేఖర్ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ చైర్మన్‌గా నియమించబడిన సందర్భంగా సోమవారం డివిజన్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ,ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి బాబాగౌడ్. డివిజన్ అధ్యక్షులు మాదరి సాయన్న ,ఉపాధ్యక్షులు గంగారాం, కార్యదర్శి బొమ్మెన శంకర్, క్యాషియర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి వరం

● ఎంపీపీ రమేష్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు నిరుపేదలకు కొండంత అండగా ఉందని, కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తులు చేస్తున్న లబ్ధిదారులకు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే చెక్కుల రూపంలో డబ్బులు వస్తున్నాయని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి, గంగారాం తండా లకు చెందిన షేక్ ఖాజా మియ్య, ఫారుఖ్ పాషా లకు సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువెరి గంగా దాస్ ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ అందజేశారు. కార్యక్రమం లో ఎంపిటిసి చింతల దాస్, బీఆర్ఎస్ మండల ఉధ్యక్షులు బీరిష్ శెట్టి, రూరల్ ఎస్సీ సెల్ కన్వీనర్ పాశం కుమార్, అరటి రఘు, సిహెచ్ దాస్, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, డైరెక్టర్ బోక్క గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మోర్తాడ్, బాల్కొండ, వేల్పూర్, వర్ని మండలాలకు సంబంధించిన తొమ్మిది, పదవ తరగతిలో పెండింగ్ బిల్లులుచ కోడిగుడ్ల బకాయి బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ సంవత్సర కాలంగా బిల్లులు చెల్లించాలని ఆందోళన చేస్తుంటే అధికారులు స్పందించడం లేదని అనర్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలకు బిల్లులు వచ్చిన ఆ నాలుగు మండలాలకు మాత్రం బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల ఒకటిన కలెక్టర్, డి ఈ ఓకు సమ్మె నోటీస్ ఇచ్చిన స్పందన లేని పక్షంలో ఆ నాలుగు మండలాలకు సంబంధించిన స్కూళ్లలో 9,10 తరగతి లకు మధ్యాహ్న భోజనం నిలిపివేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ గారు చొరవ తీసుకొని కార్మికుల బిల్లులు చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహించిన ఎంఈవోలపై చర్యలు సుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన అడిషనల్ కలెక్టర్ డీఈఓ కార్యాలయ అధికారిని పిలిచి వెంటనే వారికి మెమోలు ఇవ్వాలని, వారిపై డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి చక్రపాణి నాయకులు వరలక్ష్మి, లలిత, లక్ష్మి, నాగమణి ,సావిత్రి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-కంఠేశ్వర్



ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏడవ రోజు కాంట్రాక్ట్ ఏఎన్ఎంలో సమ్మెలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ఉన్న ఎన్టీఆర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలిపారు. సందర్భంగా రోడ్డుకి ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులను అసౌకర్యానికి గురి చేయకుండా ఉండాలని ఉద్దేశంతో రాస్తారోకోను విరమించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేసే మహిళలు కాంట్రాక్ట్ ఏఎన్ఎంలుగా రెండు మూడు దశాబ్దాలుగా ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తున్నారన్నారు. వారిని రెగ్యులర్ చేయకపోవడంతో ఈ నెల 15 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు జరపటానికి కృషిచేయకపోవడంతో ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని వారు అన్నారు. కరోనా సమయంలో అనేక రకాల సేవలు అందించిన మహిళల పట్ల చులకన భావం వీడాలని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఏఎన్ఎం ఉద్యోగుల సంఘాల నాయకులు పుష్ప మరియు గంగా జమున, కవిత, సుజాత నాగలక్ష్మి తదితరులతోపాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని వినతి

నిజామాబాద్-రూరల్

నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలను నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఆయన స్వగృహంలో టీఎస్ఆర్టిసి చైర్మన్, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం కలిశారు. నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గంలో గాంధీనగర్, ఇందిరానగర్, సంతోష్ నగర్, జింగ్యాల తాండ, మెట్టుమరి తాండ, నడిమితాండ, సాయినగర్, చింతల్ తాండ గ్రామాల్లో జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల అభివృద్ధి కోసం టీఎస్ఆర్టిసి చైర్మన్, శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు అనుసంధానంగా ఉన్న గ్రామాలను ప్రత్యేక గ్రామాలుగా గుర్తించాలని తెలిపారు. నియోజకవర్గంలోని ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామాన్ని డిచ్‌పల్లి మండలంలో కలపాలని అన్నారు. మల్లాపూర్ గ్రామస్తులు మార్కెట్, వివిధ పనులకు డిచ్‌పల్లి కేంద్రంగా నిర్వహిస్తారని, మల్లాపూర్ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు డిచ్‌పల్లి మండలంలో మల్లాపూర్ గ్రామాన్ని కలపాలని కోరారు.



మినీ ట్యాంక్‌బండ్ పనుల్లో అవినీతి : కాంగ్రెస్

నవతెలంగాణ-ఆర్మూర్

2016లో మినీ ట్యాంక్ బండ్‌గా చేస్తాం అని చెప్పి ఇప్పటివరకు దాని పనులు పూర్తి చేయకపోవటంతొ పట్టణంలోని గుండ్ల చెరువును సోమవారం కాంగ్రెస్ నాయకులు. పరిశీలించారు. ఈ సందర్భంగా పి సి సి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ మాట్లాడుతూ.. 2016 ఆగస్టు నెలలో అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గుండ్ల చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తాం అని చెప్పి 4 కోట్ల 58 లక్షల నిధులతొ శంకుస్థాపన చేశారని అన్నారు. సుమారు 8 సంవత్సరాలు గడిచిన గుండ్ల చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా మారలేదన్నారు. కనీసం ప్రజలు ఆ కట్టపై నడవడానికి వీలు లేకుండా పిచ్చి మొక్కలతో నిండి పోయిందని అన్నారు, మినీ ట్యాంక్ బండ్ పనుల్లో భారీ అవినీతి జరిగిందని, మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా కట్ట పనులు చేశారని, మళ్ళీ అవే పనులను మినీ ట్యాంక్ బండ్ పనుల్లో చూయించి బిల్లులు విడుదల చేసుకున్నారని అన్నారు. ఇక్కడ జరిగిన పనులను చూస్తే కేటాయించిన నిధుల్లో విడుదల అయిన బిల్లులలో 20శాతం కూడా పనులు జరగలేదని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని కొత్తగా మల్లారెడ్డి చెరువు, పెర్కిట్ చెరువులను మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తామని ఎమ్మెల్యే అభూమేఘల మీద శంకుస్థాపనలు చేస్తున్నారని అన్నారు. మల్లరెడ్డి, పెర్కిట్ చెరువులు మినీ ట్యాంక్ బండ్ లుగా మార్చే ముందు అందులోకి మురుగు నీరు రాకుండ చర్యలు తీసుకోవాలి అని, వాటర్ సీవేజ్ ప్లాంట్ నిర్మించి మురుగు నీటిని శుద్ధి చేసి ఆ చెరువుల్లోకి వదలాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాయిబాబ గౌడ్, జిమ్మి రవి, మందుల పోశెట్టి, మీసాల రవి, హబీబ్, బాల కిషన్, మల్యన్నచిలివేరి శ్రీకాంత్, పెద్ద పోశెట్టి, బండ ప్రసాద్, అబ్దుల్ వాసి తదితరులు పాల్గొన్నారు.

నేడు గుండారంలో తరుణ్ గొగోయితో సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ ఎనిమిది రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాకు విచ్చేసిన అస్సాం ఎమ్మెల్యే తరంగ గొగొయి నిజామాబాద్ రూరల్ మండలంలో గల గుండారం గ్రామంలో మొటాడి రెడ్డి ఫంక్షన్ హాల్లో మండల సమావేశం ఉంటుందని నిజామాబాద్ రూరల్ మండల అధ్యక్షులు మూల జగన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అస్సాం ఎమ్మెల్యే తరుణ్ గొగొయ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శులు, అధ్యక్షులు, మండల మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలకేంద్రానికి చెందిన బైరి గంగుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎక్స్ ఎమ్మెల్సీ విజీ గౌడ్ సాకారంతో మంజైరైన లక్ష రూపాయల చెక్కును జక్రాన్‌పల్లి ఎక్స్ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి సోమవారం పంపిణి చేశారు చెక్కును మంజూరు చేసిన ఎక్స్ ఎమ్మెల్సీ విజి గౌడ్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్య వాదాలు తెలిపారు.

హైస్కూల్ అదనపు గదుల నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో హై స్కూల్ అదనపు గదుల నిర్మాణానికి మొగిలి అనే వ్యక్తి సోమవారం విరాళం అందజేశారు. స్కూల్ డెవలప్మెంట్ కమిటికి శ్రీ పల్నాటి మొగిలి జక్రాన్ పల్లి గ్రామ వస్తవులు 10116 విరళంగా అందించారు. స్కూల్ డెవలప్మెంట్ కమిటీ తరుపున జక్రన్ పల్లి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన రజక సంఘం సభ్యులు



ఎమ్మెల్యే అధ్వర్యంలో రజక సంఘ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రానికి చెందిన రజక సంఘం సభ్యులు బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరినట్లు ఎమ్మెస్ రమేష్ కుమార్ సోమవారం పేర్కొన్నారు. రజక సంఘం సభ్యులు మూట పోశెట్టి, బాలయ్య, అశోక్, దేవదాస్, నరేందర్, బీఆర్ఎస్ సంక్షేమ ఫలాలకు ఆకర్షితులై వచ్చారని వారన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు టి. అంజయ్య, సాయా గౌడ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ లో సోమవారం సంచార వాహనం ద్వారా ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సక్కారం అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటర్ సదస్సులో బాగంగా ఎన్నికల సిబ్బంది ఓటర్లకు అవగాహన కలిగించారు.ఎన్నికల్లో ఓటు వినియోగించుకునే విధానం, ఈవీఎంలు, వివి ప్యాడ్ ల పనితీరు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నారాయణ, సర్గం, శ్రీనివాస్, బన్ను, రైతులు, జూనియర్ అసిస్టెంట్ షేక్ చిన్న సాహెబ్, మూర్తి, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సర్పంచ్

ఈగ సంజీవరెడ్డికి సన్మానం



ఈగ సంజీవ్ రెడ్డకి సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ముత్తకుంట సర్పంచ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ముత్తకుంట సర్పంచ్ జలంధర్ గౌడ్, గజ్జల రాములు, శ్రీనివాస్ గౌడ్, మోహన్ గౌడ్, మల్లేశం, తదితరులున్నారు.

వృద్ధులకు చేయూతనివ్వండి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధుల సంక్షేమాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా వృద్ధులు, మహిళలు రైల్వే ప్రయాణాల్లో పొందుతున్న రాయితీలను కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, దానిని తక్షణమే పునరుద్ధరించాలని సంఘం జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ప్రయాణాల్లో వృద్ధులకు రాయితీలను ఇవ్వాలని, పక్క రాష్ట్రాలైన ఆంధ్ర, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, తదితర రాష్ట్రాలలో ఈ రాయితీలు ఉన్నాయని, ఈ వృద్ధుల దినోత్సవం సందర్భంగానైనా ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు, గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయరావు, ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్మోహన్ జిల్లా నాయకులు జార్జ్, ప్రసాదరావు, లావు వీరయ్య, హనుమాన్లు, అందే సాయిలు, భోజరావు ఉన్నారు.



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్ పహాడ్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ గౌడ సంఘం పెద్దలు, నాయకులు, యువకులు ఆదివారం బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ షకీల్ అమీర్ స్వగృహంలో కలిసి మాట్లాడారు.. మంగళ్ పహడ్‌లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతనానికి గౌడ సంఘం నాయకులతోపాటు అన్ని కుల సంఘాలు ఐక్యతడి ఉన్నట్లు బీఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి మాణిక్యాల సురేష్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులను తప్పకుండా మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు గౌడసంఘం నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మంగళ్ పాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెద్ద కొమురు గౌడ్, ఆనగోని ఐల గౌడ్, దుద్దెడ కృష్ణ గౌడ్, సంఘం సీనియర్ నాయకులు, నాగేష్ గౌడ్, రమేష్ గౌడ్, ,హెూమ్ గంగాధర్ గౌడ్, ఇల్లందుల స్వరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ చేపూరి గంగాధర్ గౌడ్ ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న గౌడ సంఘు పెద్దలు

BEFORE THE HON' BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD

ARB. NO. 49 of 2023

Between:
M/s .Panduranga Chit Fund Private.Limited.,Armoor,Dist: Nizamabad.represented by it's Foreman/Director Mr.P.Linga Goud
...Disputant

And

Devarishetty Maniraj & Others
...Opponents

To
Opp.No.
1. Devarishetty Maniraj, S/o. Santosh, H.No.3-113, Post:Mothe, Mdl:Velpoor, Dist: Nizamabad.
2. Peddi Ravi, S/o.Rajeshwar, H.No.7-31, Post:Pipri, Mdl:Armoor, Dist: Nizamabad
3. Kaparthi Ramesh, S/o. Lachaiah, Om Sri Sai Agencies, H.no.3-1-1/9/3, Rajaram Nagar, Post & Mdl:Armoor, Dist: Nizamabad.
6. Devarishetty Santhosh, S/o. Bhoomaiah, H.no.3-113, Post:Mothe, Mdl:Velpoor, Dist:Nizamabad. H.no.3-113, Post:Mothe, Mdl:Velpoor, Dist: Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 06.09.2023 at 10.30 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided expartee.

// By order of the Deputy Registrar of Chits/Arbitrator //
Sd/-
Deputy Registrar of chits/Arbitrator, Kavitha Complex, Nizamabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT NIZAMABAD

ARB. NO. 289 of 2022

Between:
M/s .Panduranga Chit Fund Private.Limited.,Armoor, Dist: Nizamabad. represented by it's Foreman/Director Mr.P.Linga Goud
...Disputant

And

Kongi Ramulu & Others
... Opponents

To
Opp.No.
5.Nandala Shanker,S/o.Kistaiah H.No:4-5-40, Amberpet,Jawahar road, Nizamabad, Dist: Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 06.09.2023 at 10.30 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided expartee.

//By order of the Deputy Registrar of Chits/ Arbitrator //
Sd/-
Deputy Registrar of chits/ Arbitrator, Kavitha Complex, Nizamabad

IN THE COURT OF THE HON'BLE PRL. DIST. JUDGE AT: KAMAREDDY

O.S. No. 3 of 2023

Between:
Narendra Rajaram Avadotha
...Plaintiff

And

Arkala Srinivas and others
...Defendants

To,
Defendants No.
1. Arkala Srinivas S/o Late Narsimlu, aged about 37 years, Occ: Business, R/o C/o Radha Krishna Lodge, Kamareddy Town and Dist.
3. Mamidi Girmaiah S/o Sidda Ramlu, aged about 68 years, Occ: Business, R/o H.No. 1-4-397, Adloor Road, Beside Darshan Talkies, Kamareddy Town and Dist.
7. Kolimi Gopal Reddy S/o Laxma Reddy, aged about 49 years, Occ: Agril., R/o Gargul Village of Kamareddy Town and Dist.
9. Cheela Bhagya Laxmi W/o Late Harinatham, aged about 70 years, Occ: House Hold, R/o H.No. 1-6-70, Sircilla Road, Kamareddy Town and Dist.
10. Cheela Ramu S/o Late Harinatham, aged about 53 years, Occ: House Hold, R/o H.No. 1-6-70, Sircilla Road, Kamareddy Town and Dist.
12. Akula Ramu Goud, S/o Rama Goud, Occ: Business, R/o H. No.1-15-17, Rajiv Nagar Colony, Kamareddy Town and Dist.
14. Kethavath Babitha W/o Bheerma, aged about 47 years, Occ: House hold, R/o Venkatapur Village of Gandhari Mandal, Kamareddy Dist.
15. Yettepu Mallaiah S/o Balaiah, aged about 57 years, Occ: Business, R/o H.No. 1-2-92, Bharath Road, Kamareddy Town and Dist.
18. Mara Mohan Reddy S/o Pedda Hanmandlu, aged about 53 years, Occ: Agril., R/o Thirmanpally Village of Sadasivanagar Mandal, Kamareddy Dist.
19. Cheela Anitha W/o Cheela Ramu, aged about 45 years, Occ: House hold, R/o H.No. 1-6-70, Sircilla Road, Kamareddy Town Dist.

Take notice that, Where as the above suit has instituted against you for declaration of title and declaration of documents as null and void, recovery of possession and also IA NO. 304/2023 for temporary injunction restraining the alienation. That the summons and notices were sent to you Defendant No.1, 3, 7, 9, 10, 12, 14, 15, 18, 19 for appearance several times and you intentionally unclaimed the same. The above case is posted on 11-09- 2023 for your appearance in the above Court. Further you are hereby informed to appear in the above Court On **11-09-2023** at 10.30 a.m. in person or through Advocate to answer and you further directed by the Hon'ble court to file written statement of your defence within 30 days failing which the matter will be heard and decided in expartee.

// By order of the Court //
Sd/-
V.AMRUTHA RAO
B.SURENDER REDDY
Advocates, Kamareddy